E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 17-09-2025 (వారం) బుధవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలొద్దు 3లో

## కొత్త డిస్కమ్‌కు గ్రీన్‌సిగ్నల్

- త్వరలోనే అన్ని అనుమతులు ఇస్తామన్న సీఎం
- ఆర్థికపరమైన అంశాలపై అధ్యయనం చేయాలని సూచన
- విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష

ఈకబురు, హైదరాబాద్: రాష్ట్రంలో మూడో విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటుకు సంబంధించి విద్యుత్ అధికారులు రూపొందించిన ప్రణాళికకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే ఆర్థిక పరమైన అంశాలపై మరింత అధ్యయనం చేయాలని సూచించారు. ఏయే సంస్థల నుంచి రుణాలు పొందే వీలుంది? ఎంత మేర రుణాలు తీసుకోవచ్చన్న దానిపై నిర్దిష్ట సమాచారం అందించాలని అధికారులకు చెప్పినట్టు తెలిసింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం రాత్రి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, జెన్‌కో ఎండీ హరీశ్‌రావు, సింగరేణి సీఎండీ బలరాం, డిస్కమ్‌ల సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి, రెడ్‌కో చైర్మన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.



తరువాయి 2లో

## ఆయుధాలు వదిలేస్తాం..!

- మావోయిస్టు పార్టీ సంచలన నిర్ణయం.. అభయ్ పేరిట ప్రకటన
- సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నట్లు వెల్లడి
- బస్వరాజ్ ఆలోచనలకు అనుగుణంగానే శాంతి చర్చలని స్పష్టత
- సహచరులతో సంప్రదించేందుకు నెల సమయం ఇవ్వాలని విజ్ఞప్తి



## మూడు కేటగిరీలుగా పేమెంట్ అగ్రిగేటర్లు

» 4లో



## ప్రధాని మోదీ మాటకు అప్పుడు ఆశ్చర్యపోయా: నాగార్జున

» 5లో




## ఏసిబి వలలో మరో భారీ అవినీతి తిమింగలం

- విద్యుత్ శాఖ ఏడిఈ అంబేద్కర్ నివాసంపై ఏసిబి దాడులు
- అంబేద్కర్, అతని బినామీల పేరుతో భారీగా అక్రమ ఆస్తులు
- ఏకకాలంలో 11చోట్ల సోదాలు
- అంబేద్కర్ బినామీ ఇంట్లో రూ.2.18 కోట్ల నగదు స్వాధీనం

ఈకబురు, శేరిలింగంపల్లి : తెలంగాణ రాష్ట్రంలో తవ్వేకొద్ది అవినీతి అధికారులు చిట్టా బయటపడుతుంది. ముఖ్యంగా విద్యుత్ శాఖలో వెలుగు చూస్తున్న అవినీతి తిమింగలాల వైనం సదరు శాఖలో ఉన్న అవినీతిని కళ్లకు కడుతుంది. రాష్ట్రంలో తరచూ ఎదో ఒక చోట విద్యుత్ శాఖ అధికారులు ఏసిబి అధికారుల చేతికి చిక్కుతున్నా అధికారుల తీరులో మార్పు రావడం లేదు. తాజాగా విద్యుత్ శాఖలో మరో భారీ అవినీతి తిమింగలం ఏసిబి అధికారులకు చిక్కడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఆదాయానికి మించిన ఆస్తులు, అక్రమ సంపాదన, అవినీతి ఆరోపణల మీద విద్యుత్ శాఖ ఇబ్రహీంబాగ్ డివిజన్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్(ఏడిఈ) ఎరుగు అంబేద్కర్ మీద ఏసిబి అధికారులు దాడులు చేశారు. గచ్చిబౌలిలోని అంబేద్కర్ నివాసంతో పాటు అతని బినామీల ఇళ్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. మొత్తం 11 చోట్ల ఏకకాలంలో నిర్వహించిన దాడుల్లో దాదాపు 200కోట్ల అక్రమ ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తుంది. గచ్చిబౌలి నివాసంలో జరిపిన సోదాలతో బయటకు వచ్చిన అతని బినామీ సతీష్ ఇంట్లో చేసిన దాడుల్లో దాదాపు 2.18 కోట్ల రూపాయల నగదు ఏసిబి అధికాదులకు చిక్కింది.

తరువాయి 3లో

అంబేద్కర్ బినామీ ఇంట్లో స్వాధీనం చేసుకున్న నగదు



## గాలుల విధ్వంసం' తోనే.. ఉత్తరాదిన బీభత్సం



ఈ-కబురు,:హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో తాజాగా కురిసిన భారీ వర్షా లు బీభత్సం సృష్టించాయి. అయితే, ఈ అనూహ్య వర్షా లకు గాలుల విధ్వంసమే కారణమని వాతావరణశాఖ అధికారులు అంచనా వేశారు. పొడి పశ్చిమ గాలులు, తేమతో కూడిన తూర్పు గాలుల పరస్పర చర్య వల్లే భారీ వర్షా లు కురిశాయన్నారు. వీటి ప్రభావం మరో 24గంటలు ఉండవచ్చని అంచనా వేశారు.

తరువాయి 3లో

## చర్చలు సానుకూలం



- సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్, అమెరికా నిర్ణయం
- వర్చువల్ విధానంలో కొనసాగనున్న చర్చలు

ఈకబురు, న్యూఢిల్లీ: అత్యంత కీలకమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం(బీటీఏ)పై భారత్, అమెరికా ప్రతినిధుల మధ్య మంగళవారం ఢిల్లీలో చర్చలు జరిగాయి. సాధ్యమైనంత త్వరగా ఒప్పందాన్ని అమల్లోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని ఇరుపక్షాలు నిర్ణయించుకున్నాయి. పరస్పరం ప్రయోజనం చేకూరేలా ఈ ఒప్పందం ఉండాలని తీర్మానించుకున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు పూర్తి సానుకూలంగా జరిగాయని భారత వాణిజ్య శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. చర్చలను త్వరగా ముగించడానికి ప్రయత్నాలు వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది.

తరువాయి 2లో

## ప్రభుత్వ సలహాదారుగా ఎన్‌వీఎస్ రెడ్డి



- మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్
- పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

» 2లో

» 2లో

## కన్ఫ్యూజన్ ఏవీ లేదు.. త్వరలో సీఎం అభ్యర్థి ఎవరో తెలుస్తుంది: తేజస్వీ యాదవ్





» 4లో

## ఇజ్రాయెల్‌ది మారణ హోమం



- జాతి విధ్వంసానికి పాల్పడుతోంది
- అంతర్జాతీయ సమాజం అడ్డుకోవాలి
- ఐరాస కమిషన్ నివేదిక

ఈకబురు,జెనీవా: గాజాలో ఇజ్రాయెల్ మారణ హోమానికి పాల్పడుతోందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కౌన్సిల్ నియమించిన స్వతంత్ర నిపుణుల కమిషన్ తేల్చింది. దీనిని అంతర్జాతీయ సమాజం అడ్డుకోవాలని, బాధ్యులను శిక్షించాలని మంగళవారం ఇచ్చిన నివేదికలో సూచించింది. 2023 అక్టోబరు నుంచి జాతి విధ్వంసకర దాడులకు ఇజ్రాయెల్ పాల్పడుతోందని వివరించింది. అక్టోబరు 7 దాడులకు ముందు నుంచే గాజా, పాలస్తీనాల్లోకి సరకు రవాణాను అడ్డుకుందని తెలిపింది. హమాస్ దాడి తర్వాత రవాణా పూర్తిగా ఆగిపోవడంతో గాజావాసుల జీవనం దుర్భరంగా మారిందని వివరించింది. 'జీవనాధార అవసరాలను అడ్డుకోవడాన్ని ఇజ్రాయెల్ ఆయుధంగా మలచుకుంది.

తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి



సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం రాత్రి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, జెన్‌కో ఎండీ హరీశ్‌రావు, సింగరేణి సీఎండీ బలరాం, డిస్కమ్‌ల సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి, రెడ్‌కో చైర్మన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త డిస్కమ్‌కు గ్రీన్‌సిగ్నల్

ఉచితాలన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి...: ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాలన్నీ కొత్త డిస్కమ్ పరిధి పర్యవేక్షణలోకి తేవాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో వ్యవసాయం, ఎత్తిపోతల పథకాలు, గ్రామీణ మంచినీటి సరఫరా, జీహెచ్ఎంసీ పరిధిలోని తాగునీటి సరఫరాను కొత్త డిస్కమ్ పరిధిలోకి తెచ్చేందుకు వీలుగా రూపొందించిన ప్రణాళికను సీఎంకు అధికారులు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రెండు డిస్కమ్‌లు కమర్షియల్ ఆపరేషన్ విధులు నిర్వర్తిస్తాయని, కొత్త డిస్కమ్ ప్రభుత్వ పథకాలను పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ డిస్కమ్‌కు కావాల్సిన మానవ వనరులను రెండు డిస్కమ్‌ల పరిధి నుంచి తాత్కాలికంగా ఏర్పాటు చేయవచ్చని, కొంతమందిని తాత్కాలికంగా నియమించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. దీంతో డిస్కమ్ ఏర్పాటుకు కావాల్సిన నిధుల సమీకరణపై ప్రభుత్వం చర్చించాల్సి ఉందని, కేబినెట్ ఆమోదం తర్వాత దీనిపై స్పష్టత ఇస్తామని సీఎం అన్నట్టు తెలిసింది. వీలైనంత త్వరగా కొత్త డిస్కమ్ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు ఇస్తామని అన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

**రాజధానిలో అండర్ గ్రౌండ్ కేబుల్**

రాష్ట్ర రాజధానితో పాటు, పరిసర జిల్లాల్లో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న వైనాన్ని అధికారులు సీఎంకు వివరించారు. భవిష్యత్తులో స్మార్ట్ టెక్నాలజీతో నడిచే ట్రాన్స్‌ఫార్మర్లు, కేబులింగ్ వ్యవస్థ అవసరాన్ని తెలియజేశారు. ఇతర దేశాల్లో అండర్ గ్రౌండ్ కేబుల్ విధానం అమలులో ఉందంటూ.. దీన్ని రాజధానిలోనూ తీసుకొచ్చేందుకు రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. ఎక్కువ స్థలం ఆక్రమించకుండా సబ్ స్టేషన్ల ఏర్పాటు విధానాన్ని ఇందులో ప్రస్తావించారు. ఆన్‌లైన్ విధానంలో సబ్ స్టేషన్లు, ఆధునిక టెక్నాలజీ ద్వారా వాటి పనితీరును గుర్తించే వ్యవస్థ గురించి వివరించారు. సబ్ స్టేషన్ సామర్థ్యానికి మించి విద్యుత్ కనెక్షన్లు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయాలను అదుపు చేయాలని సీఎం ఆదేశించారు.

**అవినీతిపై ఓ కన్నేయండి**

విద్యుత్ శాఖ అవినీతిమయమైందన్న ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నట్టు తెలిసింది. తాజాగా ఓ అధికారి ఏసీబీకి చిక్కడంపై ఆయన ఆరా తీశారు. విద్యుత్ సంస్థల్లో కీలకమైన అధికారులపైనా ఆరోపణలున్నాయని, ఆదాయానికి మించి ఆస్తులున్నట్టు ఏసీబీ అధికారులు తమ దృష్టికి తెచ్చినట్టు ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శితో సీఎం అన్నట్టు తెలిసింది. ఏసీబీతో సమన్వయం చేసుకుని, అక్రమ ఆస్తులున్న వారి జాబితాను రూపొందించాలని ఆయన సూచించినట్లు సమాచారం. జెన్‌కోలో ఓ డైరెక్టర్ స్థాయి అధికారి అవినీతి వ్యవహారంపై సీఎం ప్రత్యేకంగా ఆరా తీసినట్టు తెలిసింది.

# చర్చలు సానుకూలం



సాధ్యమైనంత త్వరగా ఒప్పందాన్ని అమల్లోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని ఇరుపక్షాలు నిర్ణయించుకున్నాయి. పరస్పరం ప్రయోజనం చేకూరేలా ఈ ఒప్పందం ఉండాలని తీర్మానించుకున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు పూర్తి సానుకూలంగా జరిగాయని భారత వాణిజ్య శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. చర్చలను త్వరగా ముగించడానికి ప్రయత్నాలు వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. భారత్‌తో వాణిజ్య చర్చల కోసం అమెరికా నుంచి వచ్చిన బృందానికి బ్రెండాన్ లించ్ నేతృత్వం వహించారు. ఆయన దక్షిణ, మధ్య ఆసియాకు అమెరికా సహాయ వాణిజ్య ప్రతినిధిగా పని చేస్తున్నారు. చర్చల కోసం తన బృందంతో కలిసి సోమవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. మంగళవారం రోజంతా చర్చలు జరిగాయి. భారత్ తరపున వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. భారతదేశ ఉత్పత్తులపై అమెరికా ప్రభుత్వం 50 శాతం టారిఫ్‌లు విధించిన నేపథ్యంలో వాణిజ్య ఒప్పందంపై చర్చలు ఊపందుకోవడం విశేషం. 50 శాతం టారిఫ్‌లు విధించిన తర్వాత అమెరికా నుంచి ఉన్నతస్థాయి ప్రతినిధ

మొదటి పేజీ తరువాయి

# ప్రభుత్వ సలహాదారుగా ఎన్‌వీఎస్ రెడ్డి



ఈ-కబురు, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ఎండీగా కొనసాగుతున్న ఎన్‌వీఎస్ రెడ్డి... రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(పట్టణ రవాణా శాఖ)గా నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగుతారు. ఎన్‌వీఎస్ రెడ్డి స్థానంలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు మెట్రో రైలు ఎండీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ కె. రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖల డైరెక్టర్‌గా శ్రుతి ఓజాను నియమించారు. ఇంటర్మీడియేట్ విద్య సంచాలకుడు కృష్ణ ఆదిత్యకు సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ కోటా శ్రీవత్సకు హెచ్ఎండీఏ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. వీరుకాకుండా ఇతర కేడర్‌లకు చెందిన పలువురు అధికారులకు స్థానచలనం కల్పించారు. సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్ ఎం.రాజిరెడ్డిని హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా, ఆదిలాబాద్ జడ్పీ సీఈవో జి.జితేందర్‌రెడ్డిని టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా, కరీంనగర్ హౌసింగ్ పీడీ రాజేశ్వర్‌ను ఆదిలాబాద్ అదనపు కలెక్టర్‌గా, స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌లు ఆర్.ఉపేందర్‌రెడ్డి, టి.వెంకన్నను హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్‌లుగా నియమించారు.

మొదటి పేజీ తరువాయి

# ఇజ్రాయెల్‌ది మారణ హోమం



2023 అక్టోబరు నుంచి జాతి విధ్వంసకర దాడులకు ఇజ్రాయెల్ పాల్పడుతోందని వివరించింది. అక్టోబరు 7 దాడులకు ముందు నుంచే గాజా, పాలస్తీనాల్లోకి సరకు రవాణాను అడ్డుకుందని తెలిపింది. హమాస్ దాడి తర్వాత రవాణా పూర్తిగా ఆగిపోవడంతో గాజా వాసుల జీవనం దుర్భరంగా మారిందని వివరించింది. 'జీవనాధార అవసరాలను అడ్డుకోవడాన్ని ఇజ్రాయెల్ ఆయుధంగా మలచుకుంది. ముఖ్యంగా నీరు, ఆహారం, విద్యుత్తు, ఇంధనం, మానవతా సాయంసహా ఇతర ముఖ్యమైన సామగ్రిని నిలిపేసింది' అని కమిషన్ పేర్కొంది. దీనికి ఐరాస మానవ హక్కుల మాజీ చీఫ్ నవి పిల్లే నేతృత్వం వహించారు. అయితే ఈ నివేదికను ఇజ్రాయెల్ తిరస్కరించింది. అది వక్రీకరించిన, తప్పుడు నివేదికని విమర్శించింది.

దాడుల కారణంగా పాలస్తీనా వాసులకు తీవ్రమైన శారీరక, మానసిక హాని జరిగిందని కమిషన్ నివేదిక పేర్కొంది. కొన్ని చర్యల ఫలితంగా ఆ ప్రాంతంలో జననాలు తగ్గిపోయాయని తెలిపింది. పౌరులు, జర్నలిస్టులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, మానవతా కార్యకర్తలపై దాడులకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు ఇచ్చింది. ఇళ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, మత ప్రదేశాలనే తేడా లేకుండా దాడులు జరిగాయని తెలిపింది. చిన్నారులని తెలిసీ ఇజ్రాయెల్ సేనలు దాడి చేశాయని ఐదేళ్ల హింద్ రజాబ్ మరణాన్ని ఉదహరించింది. పౌరులు ప్రాణాలు కోల్పోతారని తెలిసీ మందు గుండు వాడాయని పేర్కొంది.

మాట మార్చిన ట్రంప్

వాషింగ్టన్: ఖతార్ రాజధాని దోహాలో హమాస్ నేతలే లక్ష్యంగా చేసిన దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట మార్చారు. గతంలో అమెరికాతో ముందుగానే చర్చించామని ఇజ్రాయెల్ పేర్కొనగా ఆయన అంగీకరించారు. కానీ సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఖతార్‌పై దాడుల గురించి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తనకు ముందుగా చెప్పలేదని స్పష్టం చేశారు.

# ఆయుధాలు వదిలేస్తాం..!





ఈకబురు,: హైదరాబాద్: మావోయిస్టు పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. భారతదేశంలోని పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాల్లో పాల్గొంటామని పేర్కొంది. ఈ మేరకు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. అభయ్ పేరుతో చలామణి అవుతున్న కిషన్‌జీ సోదరుడు మల్లోజుల వేణుగోపాల్ తాజా చిత్రాన్ని ఈ ప్రకటనలో ముద్రించడంతోపాటు తమ నిర్ణయంపై ప్రజలెవరైనా తమ అభిప్రాయాలు పంచుకునేందుకు ఈమెయిల్, ఫేస్‌బుక్ ఐడీలను మావోయిస్టుపార్టీ ప్రకటించడం గమనార్హం. ప్రభుత్వం తమ ప్రతిపాదనను అంగీకరించిన వెంటనే ప్రజలు తమ ఆలోచనలు పంచుకునేందుకు వీలుగా ఈమెయిల్ (nampet(2025)@gmail.com), ఫేస్‌బుక్ (nampetalk) ఐడీలను అందుబాటులోకి తెస్తామని ప్రకటించింది. వాస్తవానికి మావోయిస్టులు గతంలో ఎన్నడూ ఇలా చేసిన దాఖలాల్లేకపోవడంతో ప్రకటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నా.. నిఘావర్గాలు మాత్రం ఇది నిజమైన ప్రకటన అనే అభిప్రాయపడుతున్నాయి.

ప్రకటనలో ఏముందంటే..

ఆగస్టు 15వ తేదీతో ఉన్న ఈ ప్రకటన నెల రోజుల తర్వాత మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. ప్రధానమంత్రి, హోంమంత్రి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, హోంమంత్రులతోపాటు శాంతిచర్చలకు అనుకూల వైఖరిని అవలంబించిన పాలక, ప్రతిపక్ష పార్టీలు, శాంతికమిటీ సభ్యుల ముందు తమ వైఖరిని స్పష్టం చేస్తున్నామని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. 'ఈఏడాది మార్చి చివరి నుంచి మా పార్టీ ప్రభుత్వంతో శాంతిచర్చలకు నిజాయతీగా ప్రయత్నిస్తోంది. మే 10న పార్టీ ప్రధాన కార్యదర్శి స్వయంగా పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్లు ప్రస్తావించారు. ప్రభుత్వానికి కాల్పుల విరమణ ప్రతిపాదించారు. అత్యంత కీలకమైన ఈ అంశంపై పార్టీ అత్యున్నత నాయకత్వ సహచరులతో సంప్రదించడానికి నెల సమయం కోరారు. కానీ కేంద్రం అనుకూల వైఖరిని వ్యక్తం చేయలేదు. బదులుగా 2024 జనవరి నుంచి జరుగుతున్న సైనికదాడుల్ని తీవ్రతరం చేసింది. పర్యవసానంగా మే 21న మాడ్‌లోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో పార్టీ ప్రధానకార్యదర్శి బస్వరాజ్‌తోపాటు 28 మంది మరణించారు. బస్వరాజ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతిచర్చలను ముందుకు తీసుకెళ్లాలని మేం ఈ నిర్ణయం తీసుకొని పత్రికాప్రకటన విడుదల చేస్తున్నాం. దేశప్రధాని ఆయుధాలను విడిచిపెట్టి ప్రధానస్రవంతిలో చేరాలని నిరంతరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా మేం ఆయుధాలను వదలాలని నిర్ణయించుకున్నాం. ఈఅంశంపై కేంద్రహోంమంత్రి లేదా ఆయన నియమించిన ప్రతినిధి బృందంతో చర్చలు జరపడానికి మేం సిద్ధం. కానీ మా మారిన అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయాలి. ఇది మా బాధ్యత. పార్టీకి ఈ అంశాన్ని వివరించి శాంతిచర్చల్లో పాల్గొనే సహచరులతో ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేస్తాం. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైళ్లలో ఉన్న వారితో సంప్రదించేందుకు మాకు నెల సమయం ఇవ్వండి. ఈ విషయమై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా మా అభిప్రాయాలను పంచుకోవడానికీ మేం సిద్ధం. అందువల్ల నెలరోజులపాటు కాల్పుల విరమణ ప్రకటించి.. గాలింపుచర్యలను నిలిపివేయడం ద్వారా శాంతిప్రక్రియను ముందుకు తీసుకెళ్లడమనేది మీ అనుకూల వైఖరిపై ఆధారపడి ఉంటుంది'' అని అభయ్ వివరించారు.

# బీడీలతో ముడిపెట్టడం బిహారీలకు అవమానం



ఈ-కబురు,: బిహార్‌లో ఎన్నికల వేడి రాజుకుంది. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార, విపక్ష కూటమి పార్టీల్లో సీట్ల పంపకాలపై తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. విపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి ఎవరన్న దానిపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ స్పందించారు.

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ విడుదలకానుంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే ప్రచారంలో మునిగిపోయాయి. తేజస్వీ యాదవ్ ) 'బిహార్ అధికార్ యాత్ర'ను ప్రారంభించారు. సందర్భంగా సీఎం అభ్యర్థి గురించి ప్రశ్న ఎదురైంది. దానిపై తమ విపక్ష కూటమిలో ఎలాంటి గందరగోళం లేదని తెలిపారు. "ప్రజలే యజమానులు. వారే ముఖ్యమంత్రిని ఎంపిక చేసుకుంటారు. వారు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు. ఎవరు ముఖ్యమంత్రి కావాలో వారినే అడగండి. అప్పుడు సమాధానం మీకే తెలుస్తుంది" అని మీడియాతో మాట్లాడారు. కాగా.. ఇటీవల తేజస్వీ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సీట్ల సర్దుబాటుపై ప్రతిష్టంభన నెలకొన్న వేళ.. బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బిహార్‌లో తాము తిరిగి అధికారం చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. అందుకోసం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలతో కూటమిలో విభేదాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి.

కూర్చున్నారేంటి? నిలబడి చప్పట్లు కొట్టండి: మోదీతో ర్యాలీలో నీతీశ్ వ్యాఖ్యలు వైరల్

ఇదిలా ఉంటే.. బిహార్ 2020 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీట్ల సర్దుబాటును పరిశీలిస్తే.. ఆర్జేడీ 144 స్థానాల్లో బరిలోకి దిగి 75 చోట్ల విజయం సాధించింది. మరోవైపు కాంగ్రెస్ 70 స్థానాలకు గానూ 19 చోట్ల గెలుపొందింది. సీపీఐ-ఎంఎల్ 19 నియోజకవర్గాల్లో పోటీ చేసి 12 చోట్ల గెలుపు బావుటా ఎగురవేసింది. సీపీఎం, సీపీఐ వరుసగా 4, 6 స్థానాల్లో పోటీ చేసి చెరో రెండు చోట్ల విజయం సాధించాయి. గత ఫలితాలను దృష్టిలో ఉంచుకొని, కూటమిలోని అన్ని పార్టీలకు సమన్యాయం జరిగేలా సీట్లను పంపిణీ చేసేందుకు కూటమి నేతలు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు.

## గాలుల విధ్వంసం'తోనే.. ఉత్తరాదిన బీభత్సం



దెహ్రాదూన్‌లో రాత్రి కురిసిన భారీ వర్షా లకు పలువురు గల్లంతు కావడంతోపాటు దాదాపు 500 మంది చిక్కుకుపోయారు. హిమాచల్‌లోని మండీలో కొండచరియలు విరిగిపడి, వరదల్లో ఓ బస్సు కూడా కొట్టుకుపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అనేకమంది గల్లంతయ్యారు.

వరద ప్రవాహంలో బోల్తా పడిన ట్రాక్టర్.. 10 మంది గల్లంతు

పశ్చిమ తేమ గాలులు, తూర్పు తడి గాలుల పరస్పర చర్య వల్లే భారీ వర్షా లు కురిశాయని దెహ్రాదూన్‌లోని ప్రాంతీయ వాతావరణశాఖ అధిపతి సీఎస్ తోమర్ వెల్లడించారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఎటువంటి వాతావరణ వ్యవస్థ లేదని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్ పలావత్ పేర్కొన్నారు. వెచ్చని-పొడి గాలుల భీకర చర్య వల్లే ఈ వర్షా లు వచ్చాయన్నారు. రాజస్థాన్ సమీపంలో తుపాను వ్యతిరేక , తేమతో కూడిన తూర్పు గాలుల కారణంగా ఇది సంభవించిందని చెప్పారు.

ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఉత్తరాఖండ్ 1343 మి.మీ (సాధారణం కంటే 22శాతం ఎక్కువ), హిమాచల్‌లో 1010 మి.మీ (46శాతం ఎక్కువ) వర్షపాతం రికార్డు అయినట్లు అధికారులు వెల్లడించారు. హిమాచల్‌లో ఈ సీజన్‌లో 46 క్లౌడ్ బరస్ట్‌లు, 97 ఆకస్మిక వరదలు, 140 కొండచరియలు విరిగిపడిన ఘటనలు సంభవించాయని తెలిపారు

మొదటి పేజీ తరువాయి

# ఏసిబి వలలో మరో భారీ అవినీతి తిమింగలం



ఏడిఈ అంబేద్కర్



అంబేద్కర్ బినామీ ఇంట్లో స్వాధీనం చేసుకున్న నగదు




గచ్చిబౌలి నివాసంలో సోదాలు చేస్తున్న ఏసిబి అధికారులు



గచ్చిబౌలిలోని అంబేద్కర్ నివాసంతో పాటు అతని బినామీల ఇళ్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. మొత్తం 11 చోట్ల ఏకకాలంలో నిర్వహించిన దాడుల్లో దాదావు 200కోట్ల అక్రమ ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తుంది. గచ్చిబౌలి నివాసంలో జరిపిన సోదాలతో బయటకు వచ్చిన అతని బినామీ సతీష్ ఇంట్లో చేసిన దాడుల్లో దాదాపు 2.18 కోట్ల రూపాయల నగదు ఏసిబి అధికాదులకు చిక్కింది. అంబేద్కర్ నివాసంతో పాటు రంగారెడ్డి, హైదరాబాద్, సూర్యపేట, నల్గొండ, మెదక్ జిల్లాల్లో చేపట్టిన సోదాల్లో భారీ ఎత్తున అక్రమ ఆస్తులను గుర్తించారు. గచ్చిబౌలిలో ఐదంతస్థుల భవనం, ఓ ప్లాటు, నగరంలో 6 ప్లాట్లు, సూర్యపేటలో 10 ఎకరాల కెమికల్ కంపెనీ, వ్యవసాయ భూమి, కొండాపూర్ లో త్రి బెడ్రూమ్ అపార్టుమెంటు ప్లాటును గుర్తించారు. మంగళవారం రాత్రి వరకు సోదాలు కొనసాగుతున్నాయి. గచ్చిబౌలిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

తెలంగాణ విద్యుత్ శాఖలో ఇబ్రహీంబాగ్ ఏడిఈగా ఎరుగు అంబేద్కర్ పనిచేస్తున్నాడు. గతంలో గచ్చిబౌలి, కూకట్ పల్లి ప్రాంతాల్లో పనిచేసిన అంబేద్కర్ మీద పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. గతకొన్ని రోజుల క్రితమే అక్రమ విద్యుత్ మీటర్ల వ్యవహారంలో ఏడిఈ అంబేద్కర్ పేరు వినిపించింది. దీంతో పాటు గతంలో చిత్రపురి కాలనీ అసోసియేషన్ ఆక్రమ విద్యుత్ కనెక్షన్ వ్యవహారంలో అంబేడ్కర్ పేరు ప్రముఖంగా వినిపించింది. కొన్ని రోజుల క్రితమే ఉన్నతాధికారులు చేపట్టిన బదిలీల్లో అంబేద్కర్ సైతం బదిలీ కాగా, తన ఉన్నతస్థాయి లాభియింగ్ తో తిరిగి అదే స్థానంలో పోస్టింగ్ వేయించుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.. కాగా అంబేద్కర్ అవినీతి, అక్రమ సంపాదన, అదాయానికి మించిన ఆస్తులపై తెలంగాణ ఏసిబి అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా ఏసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని అంబేద్కర్ నివాసంతో పాటు ఏకకాలంలో మరో 10చోట్ల ఏసిబి దాడులు నిర్వహించారు. ఈ దాడులపై ఏసిబి డిఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఏడిఈ అంబేద్కర్ మీద అవినీతి రోపణలతో ంగళవారం 11 చోట్ల దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అంబేద్కర్ నివాసంలో చేపట్టిన దాడుల్లో ఓ ఐదంతస్థుల భవనం, శేరిలింగంపల్లిలో ప్లాటు, 10 ఎకరాల్లో అంతార్ పేరుతో ఉన్న కెమికల్ కంపెనీ, నగరంలోని ప్రైమ్ ఏరియాల్లో 6 ప్లాట్లు, ఓ వ్యవసాయ భూమి, రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను గుర్తించారు. వీటికి లెక్కలు చూపించలేదని తెలుస్తుంది. ఇక్కడ లభించిన వివరాల ఆధారంగా బినామీ సతీష్ నివాసంలో జరిపిన సోదాల్లో 2.18కోట్ల నగదును ఏసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంబేడ్కర్ వద్ద లభించిన ఆస్తుల విలువ 200కోట్ల వరకు ఉంటుందని, బహిరంగ మార్కెట్లో మరింత ఎక్కువ ఉంటుందని సమాచారం. ఈమేరకు అంబేడ్కర్ ను అరెస్టు చేసిన ఏసిబి అధికారులు రిమాండ్ కు తరలించారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలొద్దు



ఈ-కబురు,:హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్యకార్యదర్శి శైలేంద్రకుమార్ జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అమలును నిలిపివేయాలని కోరుతూ ఎస్.కె.జోషి దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. నివేదిక కాపీ ఎలా అందిందన్నదానిపై అఫిడవిట్ దాఖలు చేశారా అని ధర్మాసనం ప్రశ్నించగా పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్, న్యాయవాది తరుణ్ జి.రెడ్డిలు వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం నివేదిక కాపీని విడుదల చేసిన తర్వాత ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. కమిషన్ ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా పిటిషనర్‌పై అభియోగాలు మోపిందన్నారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ జస్టిస్ ఘోష్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై దర్యాప్తును సీబీఐకి అప్పగించామని చెప్పారు. నివేదిక కాపీని సీబీఐకి కూడా అందజేయడంలేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వానికి ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సీబీఐ దర్యాప్తును కొనసాగించవచ్చంది. నివేదికను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు అక్టోబరు 7కి వాయిదా వేసింది.

## 2030 నాటికి ఈవి బ్యాటరీలు, పునరుత్పాదక సాంకేతికతకు మూడురెట్ల డిమాండ్..

**కేంద్ర సంస్థ కాబిల్ చేతికి అర్జెంటీనా లిథియం బ్లాకు..**

**జాంబియా, చిలీలో గనుల కోసం ప్రయత్నాలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ సదస్సులో పాల్గొన్న కిషన్ రెడ్డి**

ఈకబురు, శేరిలింగంపల్లి : ఈవి బ్యాటరీలు, పునరుత్పాదక శక్తి సాంకేతికతకు 2030 నాటికి మూడు రెట్ల డిమాండ్ పెరుగుతుందని, దీని కారణంగా క్రిటికల్ మినరల్స్ అవసరం మరింత ఉంటుందని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కింద ఇప్పటికే దేశంలో 4 ఐఐటీలు, 3 రీసెర్చ్ ల్యాబోరేటరీల ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సుగా తీర్చిదిద్దామని తెలిపారు. గచ్చిబౌలిలోని టీహబ్ లో మంగళవారం కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ లో భాగంగా ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సదస్సుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11ఎళ్లుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రతి రంగంలో శాస్త్రీయ దృక్పథం పెరిగిందన్నారు. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ సైతం అదే దృక్పథంతో ఏర్పాటైందని తెలిపారు. ఇటీవలి కాలంలో ఎగుమతులపై ఆంక్షలు, అంతర్జాతీయంగా ఏర్పడిన సంక్షోభ పరిస్థితుల కారణంగా ఉత్పత్తుల సరఫరాలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, దీని కారణంగా స్వదేశీ పరిజ్ఞానం ప్రాముఖ్యత పెరిగిందన్నారు. 2047 నాటికి భారత్ ఆత్మనిర్భర దేశంగా రూపుదిద్దుకొని ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడంలో క్రిటికల్ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో తీసుకువచ్చిన అనేక సంస్కరణలు గనుల రంగంలో సమూల మార్పులు తెచ్చాయని, బొగ్గు, గనుల రంగంలో కొన్నేళ్లుగా అనేక రికార్డులను తిరగరాశామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి రవాణాలో చరిత్రలో తొలిసారి 1బిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేధించడం సంతోషంగా ఉందన్నారు. అండర్ గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్ మీద దృష్టి కేంద్రీకరించామని, త్వరలోనే దీనికి సంబంధించిన తొలిబ్లాక్ ను వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆఫ్‌సోర్ మినరల్ బ్లాక్స్ కు సంబంధించి తొలిసారి వేలం ప్రక్రియ చేపట్టామని, ఖనిజాల వెలికితీతలో ప్రైవేటు రంగం భాగస్వామ్యం పెంచడంతో పాటు ఎక్స్ ప్లోరేషన్ లైసెన్స్ బ్లాకుల వేలం ప్రక్రియ పూర్తి చేశామన్నారు. క్రిటికల్ మినరల్స్ లో మొత్తం 23 బ్లాకులకు సంబంధించి 6వ విడత వేలం ప్రక్రియ ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఈ వేలం ప్రక్రియలో మొదటిసారి తెలంగాణ, పంజాబ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు పాల్గొంటున్నాయని అన్నారు. రీసైక్లింగ్ ను బలోపేతం చేసేందుకు 1500కోట్లతో ప్రారంభించిన సరికొత్త పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ స్కీం ద్వారా 8వేల కోట్లమేర పెట్టుబడులు వస్తాయని, యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా 70వేల ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మైన్స్, మినరల్స్ అభివృద్ధి, నియంత్రణలో పలు సవరణలు చేసి సంస్కరణలు తీసుకువచ్చామని, దీని కారణంగా కోబాల్ట్, నికేల్ వంటి డీప్ సీటెడ్ మినరల్స్ కు మైనింగ్ చేసే అవకాశం వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాబిల్ ఇప్పటికే అర్జెంటీనాలో లిథియం బ్లాకును సొంతం చేసుకొని, వెలికితీత ప్రారంభించిందని, జాంబియా, చిలీల్లో సైతం గనులను దక్కించుకునేందుకు చర్చలు జరుగుతున్నాయని అన్నారు. క్రిటికల్ మినరల్స్ వెలికితీతకు జపాన్, పెరూ వంటి దేశాలతో అవగాహన ఒప్పందం చేసుకుంటున్నట్లు తెలిపారు. బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సేవలకు గుర్తింపుగా 1కోటి రూపాయల భీమా కవరేజీ అందిస్తున్నామని అన్నారు. అంతర్జాతయ స్థాయి ఐఐటీ సంస్థలు మన దగ్గర ఉన్న కారణంగానే క్రిటికల్ మినరల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సులెన్స్ ఏర్పాటు చేసుకొని ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిటికల్ మినరల్ మిషన్ అధికారులు, గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.




సమావేశంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




దేశంలోని పలు బ్లాకులు, విభాగాలకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న దృశ్యం

## రాయదుర్గంలో నూతన పాస్ పోర్టు సేవా కేంద్రం ప్రారంభం



రాయదుర్గం పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు తదితరులు



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

**నగరానికి మరో పాస్ పోర్టు కేంద్రం అవసరం: ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

ఈకబురు, శేరిలింగంపల్లి : ఐటి కారిడార్ పరిధిలోని రాయదుర్గంలో నుతనంగా పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. గతంలో షేక్ పేటలో ఉన్న కేంద్రాన్ని రాయదుర్గంకు మార్చి, అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. నూతన పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి డి.శ్రీధర్ బాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 1కోటి మంది నూతనంగా పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, అందులో తెలంగాణ వాటా 11లక్షల వరకు ఉంటుందన్నారు. తెలంగాణలో ఉంటున్న ప్రజలు ఇతర దేశాల్లో విద్య, వ్యాపారం, టూరిజం కోసం ఎక్కువగా పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేస్తున్నారని, దేశ వ్యాప్తంగా చూస్తే తెలంగాణలోనే ఎక్కువగా పాస్ పోర్టు దరఖాస్తులు ఉంటున్నాయన్నారు. ముఖ్యంగా నగర ప్రజలకు మూడు పాస్ పోర్టు సేవా సెంటర్లు సరిపోవడం లేదన్నారు. నగరం రోజురోజుకు విస్తరిస్తుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరో సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో పాస్ పోర్టు కోసం నెలల తరబడి నిరీక్షించవలసి వచ్చేదని, కానీ నేడు ఆ సరిస్థితి లేదన్నారు. పాస్ పోర్టు వెరిఫికేషన్ ప్రక్రియను కేవలం 3రోజుల్లోనే పూర్తిచేస్తున్న తెలంగాణ పోలీసులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శనంగా నిలుస్తున్నారని తెలిపారు. నూతన పాస్ పోర్టుల జారీలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపాస్ పోర్టులు సైతం నేడు చలామణిలోకి వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పాస్ పోర్టు సేవా కేంద్రాలను ఆధునాతన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ముందుకు వచ్చిందని, అందులో భాగంగా నగరంలో ఉన్న పాస్ పోర్టు సేవా కేంద్రాలను టిసిఎస్ భాగస్వామ్యంతో ఆధునీకరించినట్లు తెలిపారు. చీఫ్ పాస్ పోర్టు అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటి కారిడార్ పరిధిలో ఏర్పాటు చేసిన రాయదుర్గం పాస్ పోర్టు సేవా కేంద్రం అన్ని హంగులతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గతంలో రోజుకు 700 అప్లికేషన్ల సౌకర్యం ఉన్న కేంద్రాన్ని రాయదుర్గం సెంటర్లో 1వెయ్యికి పెంచామన్నారు. ఈ పాస్ పోర్టులతో ఫ్రాడ్ ను అడ్డుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి, పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రీజనల్ పాస్ పోర్టు అధికారి స్నేహజ తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త శిఖరాలకు పసిడి



**99.9 శాతం స్వచ్ఛతగల బంగారం 10 గ్రాములు ఢిల్లీలో రూ.1,15,100**

**ఒక్క రోజులో రూ.1,800 పెరుగుదల**

**డాలర్ బలహీనత, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో పసిడిలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్న ఫలితం**

న్యూఢిల్లీ: దేశీయంగా పసిడి ధరలు మంగళవారం సరికొత్త రికార్డును సృష్టించాయి. 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాములకు రూ.1,800 పెరిగి రూ.1,15,100 స్థాయికి చేరింది. ఇదొక సరికొత్త జీవితకాల గరిష్ట స్థాయి. డాలర్ బలహీనత, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో ఇన్వెస్టర్లు సురక్షిత సాధనమైన బంగారంలో పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తుండడంతో ఎప్పటికప్పుడు కొత్త గరిష్టాలు నమోదవుతున్నాయి. మరో వైపు వెండి ధర సైతం కొత్త గరిష్టానికి చేరింది.

కిలోకి రూ.570 పెరిగి రూ.1,32,870 స్థాయిని నమోదు చేసింది. యూఎస్ ఫెడ్ సెప్టెంబర్ భేటీలో భారీ రేట్ల కోత దిశగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి తీసుకురావడం బంగారం ధరల పెరుగుదలకు దారితీసినట్టు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ విభాగం సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. యూఎస్ డాలర్ బలహీనతకు తోడు, ఫెడ్ ఒకటికి మించిన రేట్ల కోతను చేపడుతుందన్న అంచనాలతో మంగళవారం బంగారం ధర సరికొత్త గరిష్టానికి చేరినట్టు చెప్పారు.

పది వారాల కనిష్టానికి డాలర్ ఇండెక్స్ బలహీనపడినట్టు తెలిపారు. రేట్ల కోత దిశగా ఫెడ్ సానుకూల వైఖరి, భారత్, చైనాతో అమెరికా వాణిజ్య ఒప్పందాలకు సంబంధించిన పరిణామాలతో ట్రేడర్లు బంగారంలో లాంగ్ పొజిషన్లను కొనసాగిస్తున్నట్టు ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం లాభాలతో కొనసాగుతూ 3,739 డాలర్ల వద్ద సరికొత్త గరిష్ట స్థాయి నమోదు చేసింది.



# మూడు కేటగిరీలుగా పేమెంట్ అగ్రిగేటర్లు




**నాన్ బ్యాంక్‌లకు కనీస నెట్‌వర్త్**

**కొత్త మార్గదర్శకాలు విడుదల**

ముంబై: చెల్లింపుల సేవలకు మధ్యవర్తులుగా వ్యవహరించే అగ్రిగేటర్లను (పేమెంట్ అగ్రిగేటర్లు) మూడు కేటగిరీలుగా వర్గీకరిస్తూ, ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇవి తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రకటించింది. ఇందులో భౌతికంగా సేవలు అందించే (పీవోఎస్ మెషీన్ల ద్వారా) వాటిని పీఏ–పీగా, సీమాంతర చెల్లింపుల్లోని వాటిని పీఏ–సీబీలుగా, ఆన్‌లైన్ చెల్లింపుల సేవల అగ్రిగేటర్లను ఆన్‌లైన్ పీఏలుగా వర్గీకరించింది.

పేమెంట్ అగ్రిగేటర్ వ్యాపార నిర్వహణ విషయమై బ్యాంక్‌లకు ఎలాంటి అనుమతి అక్కర్లేదు. నాన్ బ్యాంక్‌లకు మాత్రం నిర్ణీత మూలధనం అవసరమని ఈ మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి. "పేమెంట్ అగ్రిగేటర్ వ్యాపారం ప్రారంభించాలనుకునే సంస్థ దరఖాస్తు చేసుకునే నాటికి కనీసం రూ.15 కోట్ల నెట్‌వర్త్ (నికర విలువ) కలిగి ఉండాలి. అనుమతి పొందిన మూడో ఏడాదికి రూ.25 కోట్ల నెట్‌వర్త్‌ను సాధించాల్సి ఉంటుంది" అని ఆర్‌బీఐ పేర్కొంది.

# రెండు నెలల గరిష్టానికి నిఫ్టీ



**సెన్సెక్స్ లాభం 595 పాయింట్లు**

**యూఎస్‌తో వాణిజ్య ఒప్పందంపై ఆశలు**

**ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాల ప్రభావం**

**ఎఫ్ఎంసీజీ మినహా అన్ని రంగాల షేర్లకు డిమాండ్**

ముంబై: అమెరికాతో వాణిజ్య చర్చలు సఫలం కావొచ్చనే ఆశలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో స్టాక్ సూచీలు మంగళవారం అరశాతానికి పైగా లాభపడ్డాయి. డాలర్ మారకంలో రూపాయి బలోపేతం, అధిక వెయిటేజీ షేర్ల ర్యాలీ సెంటిమెంట్‌ను మరింత బలపరిచాయి. ఫలితంగా సెన్సెక్స్ 595 పాయింట్లు పెరిగి 82,381 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 170 పాయింట్లు బలపడి 25,239 వద్ద నిలిచింది. ముగింపు స్థాయి సూచీలకి రెండు నెలల గరిష్టం. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయం స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. ఎఫ్ఎంసీజీ మినహా అన్ని రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. ముఖ్యంగా జీఎస్టీ సంస్కరణలు, పండుగ డిమాండ్ రికవరీపై ఆశలతో ఆటో షేర్లు దూసుకెళ్లాయి. అమెరికాతో వాణిజ్య చర్చలు సఫలమవ్వొచ్చనే ఆశలతో ఐటీ షేర్లు రాణించాయి. ఒక దశలో సెన్సెక్స్ 658 పాయింట్లు బలపడి 82,443 వద్ద, నిఫ్టీ 192 పాయింట్లు ఎగసి 25,261 వద్ద ఇంట్రాడే గరిష్టాలు అందుకున్నాయి. ఆసియాలో సింగపూర్, హాంగ్‌కాంగ్ మినహా అన్ని దేశాల మార్కెట్లు 1% పెరిగాయి. యూరప్ మార్కెట్లు అరశాతం నష్టపోయాయి. అమెరికా స్టాక్ సూచీలు స్వల్ప లాభాల్లో ట్రేడవుతున్నాయి.

అధిక వెయిటేజీ ఎల్‌అండ్‌టీ(2%), కోటక్ మహీంద్రా(2.50%), మహీంద్రా (2.2%), మారుతీ (2%), టీసీఎస్ (1%) రాణించి సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఆర్జించిన మొత్తం పాయింట్లలో ఈ షేర్ల వాటాయే 352 పాయింట్లు కావడ విశేషం.

# సాఫ్ట్‌వేర్ డెవలపర్ల కోసం కొత్త ఏఐ మోడల్.. జీపీటీ 5 కోడెక్స్‌ను లాంచ్ చేసిన ఓపెన్‌ఏఐ

ప్రపంచవ్యాప్తంగా చాట్‌జీపీటీ ద్వారా వినియోగదారులను ఆకట్టుకున్న ఓపెన్‌ఏఐ సంస్థ కృత్రిమమేధ రంగంలో మరో ముందడుగు వేసింది. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేకంగా జీపీటీ5 కోడెక్స్ అనే ఏఐ మోడల్‌ను విడుదల చేసింది. ఇది కోడ్‌ను రాయడం, లోపాలు గుర్తించడం, డీబగ్ చేయడం, సమీక్షించడం వంటి పనులను ఇంటరాక్టివ్‌గా లేదా స్వతంత్రంగా చేయగలదు. దీర్ఘకాలిక ప్రాజెక్టులపై పనిచేసేలా దీన్ని రూపొందించారు. కోడెక్స్ టూల్స్, గిట్‌హబ్, క్లౌడ్, చాట్‌జీపీటీ వంటి ప్లాట్‌ఫాంల్లో ఇది అందుబాటులో ఉండనుందని సంస్థ తెలిపింది. కోడెక్స్ సామర్థ్యాల గురించి ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్‌ట్‌మన్ మంగళవారం ట్వీట్ చేశారు. ఈ కొత్త మోడల్‌ను ఇప్పటికే 40 శాతం మంది వాడుతున్నారని, ఇవాళ వారి సంఖ్య పెరుగుతుందని తెలిపారు.

ఐటీ రిటర్నుల గడువు నేటి వరకు పొడిగింపు

ప్రాజెక్టులను మొదటినుంచి నిర్మించడం, కొత్త ఫీచర్లు జోడించడం, బగ్‌లు సరిచేయడం, ఇతరుల కోడ్‌ను పరిశీలించడం వంటి పనులను ఈ మోడల్ చేయగలదని ఓపెన్‌ఏఐ పేర్కొంది. దీర్ఘకాలిక ప్రాజెక్టులపై గంటలతరబడి స్వతంత్రంగా పనిచేస్తూ, కోడ్‌ను టెస్ట్ చేస్తూ, మెరుగులు దిద్దుతూ సరైన ఫలితం వచ్చేలా పని చేస్తుందని తెలిపింది. చిన్న చిన్న పనుల విషయంలో అయితే ఇంకా వేగంగా స్పందిస్తుందని పేర్కొంది. కోడ్‌లో కీలకమైన తప్పులు సమస్యగా మారకముందే గుర్తించగల సామర్థ్యం ఈ మోడల్‌కు ఉందని ఓపెన్‌ఏఐ తన బ్లాగ్‌పోస్ట్‌లో తెలిపింది. ఓపెన్ సోర్స్ ప్రాజెక్టులపై చేసిన పరీక్షల్లో దీని సూచనలు మునుపటికంటే మరింత కచ్చితంగా, ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొంది.

కోడెక్స్ టూల్స్‌లో కొత్త ఫీచర్లు

పాత కోడెక్స్ టూల్ జీపీటీ3 ఆధారంగా పనిచేస్తుంది. ఇప్పుడు జీపీటీ5 కోడెక్స్‌తో కమాండ్‌లైన్ ఇంటర్‌ఫేస్‌లో ఫొటోలు జత చేయడం, టుడూ లిస్టుతో ప్రోగ్రెస్ ట్రాక్ చేయడం, వెబ్ సెర్చ్ వంటి టూల్స్ వాడుకోవచ్చు. ఐడీఈ ఎక్స్‌టెన్షన్ ద్వారా వేగంగా కోడింగ్ చేయడానికి అనువైన యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ అందుబాటులోకి తీసుకొచ్చింది. కమాండ్‌లైన్ టూల్, ఐడీఈ ఎక్స్‌టెన్షన్, క్లౌడ్, గిట్‌హబ్, చాట్‌జీపీటీ ఐఓఎస్ యాప్‌లో జీపీటీ5 కోడెక్స్‌ను వాడుకోవచ్చని సంస్థ వెల్లడించింది. డెవలపర్లు ఒక ప్లాట్‌ఫాం నుంచి మరో ప్లాట్‌ఫాంకు మార్చుకున్నా సమాచారం కోల్పోకుండా ప్రాజెక్టులను కొనసాగించొచ్చని తెలిపింది. చాట్‌జీపీటీ ప్లస్, ప్రో, బిజినెస్, ఎడ్యూ, ఎంటర్‌ప్రైజ్ ప్లాన్లలో ఇది అందుబాటులో ఉంది. జీపీటీ5 కోడెక్స్ పూర్తిగా కోడింగ్ పనుల కోసం మాత్రమే రూపొందించారని, సాధారణ వినియోగం కోసం కాదని ఓపెన్‌ఏఐ స్పష్టంచేసింది. దీనిద్వారా డెవలపర్లు సమయం ఆదా చేసుకోవడమే కాకుండా, తప్పులు తగ్గించి, మెరుగైన సాఫ్ట్‌వేర్ అభివృద్ధిపై దృష్టిపెట్టగలరని ఓపెన్‌ఏఐ తెలిపింది.




# ఓలా ఎలక్ట్రిక్ @1 మిలియన్.. రోడ్‌స్టర్X+స్పెషల్ ఎడిషన్

ఢిల్లీ: ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ అరుదైన మైలురాయిని సాధించింది. తమిళనాడులోని క్రిష్ణగిరిలో ఉన్న ఫ్యూచర్‌ఫ్యాక్టరీ నుంచి 1 మిలియన్ (10 లక్షలు) వాహనాలను ఉత్పత్తి చేసినట్లు కంపెనీ తెలిపింది. 2021 ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించిన ఓలా.. కేవలం నాలుగేళ్లలోనే ఈ మైలురాయిని చేరుకున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. తమపై విశ్వాసం ఉంచిన ప్రతి భారతీయుడూ ఈ ఆనంద క్షణాలు జరుపుకోవాల్సిన సందర్భం అని ఓలా అధికార ప్రతినిధి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక ఆలోచన నుంచి ప్రారంభమై.. నేడు భారత ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో మార్కెట్ లీడర్‌గా ఉన్నామని తెలిపారు. మైలురాయిని చేరుకోవడం ఆనందంగా ఉందని, ఇప్పుడే తమ అసలైన జర్నీ ప్రారంభమైందని తెలిపారు. శిలాజ ఇంధనాలతో నడిచే వాహన యుగానికి చరమగీతం పాడడమే తమ లక్ష్యమని, భారత్‌ను ఈవీ హబ్‌గా నిలపడం ధ్యేయమని వివరించారు.

1 మిలియన్ మైలురాయిని చేరుకున్న సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ రోడ్‌స్టర్‌ఎక్స్+ స్పెషల్ ఎడిషన్‌ను ఓలా ఎలక్ట్రిక్ లాంచ్ చేసింది. మిడ్‌నైట్ బ్లూ రంగులో దీన్ని తీసుకొచ్చారు. రీసైకిల్ చేసిన కాపర్ వేస్ట్, ఎలక్ట్రోప్లేటెడ్ బార్ ఎండ్స్‌తో ఈ రోడ్‌స్టర్‌ఎక్స్+ను రూపొందించారు. మరోవైపు ఇటీవల జరిగిన సంకల్ప్ ఈవెంట్‌లో 4680 భారత్ సెల్‌తో రూపొందించిన ఎస్1 ప్రో సిరీస్ స్కూటర్లను కంపెనీ ఆవిష్కరించింది. అలాగే ఎస్1 ప్రో స్పోర్ట్ పేరుతో కొత్త స్కూటర్‌ను ప్రకటించి స్పోర్ట్స్ సెగ్మెంట్‌లోకీ అడుగుపెట్టింది. వచ్చే ఏడాది జనవరి నుంచి ఈ స్కూటర్లు డెలివరీ కానున్నాయి.





# రూ.20.80 లక్షలు తగ్గిన కారు ధర

## అంతా జీఎస్టీ ఎఫెక్ట్!కీలక మార్పు.. అక్టోబర్ 1 నుంచి అమల్లోకి

జీఎస్టీ సవరణల తరువాత దాదాపు అన్ని కంపెనీలు తగ్గిన తమ వాహనాల ధరలను ఇప్పటికే ప్రకటించాయి. కొత్త రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ తరుణంలో లెక్సస్ ఇండియా కూడా.. తగ్గిన ధరలను వెల్లడించింది.

లెక్సస్ ఇండియా దేశంలో విక్రయించే.. LX 500d ధర రూ.20.80 లక్షల వరకు తగ్గినట్లు పేర్కొంది(ఈ కారు అసలు ధర రూ. 2 కోట్ల కంటే ఎక్కువే). దేశంలో పండుగ సీజన్ ప్రారంభానికి ముందు తగ్గిన ఈ ధరలు అమ్మకాలను కూడా పెంచే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

లెక్సస్ ES 300h ఎక్స్‌క్విజిట్ హైబ్రిడ్ సెడాన్ ఇప్పుడు రూ.64 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభించనుంది. దీని ధర రూ. 1.47 లక్షలు తగ్గింది. లెక్సస్ 350హెచ్, ఆర్‌ఎక్స్ 350హెచ్, ఆర్‌ఎక్స్ 500హెచ్, ఎల్‌ఎమ్ 350హెచ్, ఎల్‌ఎక్స్ 500డీ ధరలు కూడా చాలా వరకు తగ్గాయి.

ఇదీ చదవండి: 2025 నాటికి రెండు కోట్ల వాహనాలు: సీపీసీబీ అంచనా

దేశంలోని చాలా లెక్సస్ హైబ్రిడ్ మోడల్స్.. కొన్ని రాష్ట్రాల్లో తక్కువ రోడ్ పన్నుకు అర్హత పొందుతాయి. కాబట్టి ఆన్ రోడ్ ధరలు కూడా కొంత తగ్గుతాయి. హైబ్రిడ్ మోడళ్లను ఎంచుకునే కొనుగోలుదారులు రాష్ట్ర పన్నులు, రిజిస్ట్రేషన్ ఫీజులు, ప్రోత్సాహకాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు వాటి ప్రభావవంతమైన ఖర్చులు మరింత తగ్గుతాయని తెలుస్తోంది.

# 'లవ్ సోనియా' నాకు మరో జీవితాన్నిచ్చింది



'లవ్ సోనియా' విజయం నా జీవితానికి ఊహించని బహుమతిని ఇచ్చింద"ని అంటోంది కథానాయిక మృణాల్ ఠాకూర్. ఎంచుకున్న పాత్రలతోనే ప్రేక్షకుల్లో గుర్తుండిపోయే తారల్లో ముందు వరుసలో ఉంటుందీమె. తన నటనతో కట్టిపడేసే ఈ భామ.. 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇది విడుదలై ఇటీవలే ఏడేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రం గురించి పంచుకుంటూ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది మృణాల్. "ఒక చిన్న పట్టణానికి చెందిన అమ్మాయిని నేను. వేలాది మందిలో ఈ సినిమాకు నన్ను ఎంపిక చేసుకోవడం సంతోషంగా అనిపించింది. ఇది నా మొదటి చిత్రం మాత్రమే కాదు.. జీవితాలను మార్చే సినిమా ప్రపంచంలోకి నేను వేసిన తొలి అడుగు. 'లవ్ సోనియా' సినిమా సెట్లో ఉన్నప్పుడు నాకు కలిగిన భయం ఇంకా గుర్తుంది. ఇందులో నటించిన డెమి మూర్, రిచా చద్దా, మనోజ్ బాజ్‌పేయీ లాంటి నటులు ప్రతి రోజు కొత్తగా ఏదో ఒకటి నేర్పించారు. సెట్లో వీరందరి మధ్య విశాలమైన సముద్రంలో అతి చిన్న చేపలా భావించాను. కానీ ఈ చిత్రానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఎందుకంటే నాకు మాట్లాడే ధైర్యాన్ని, చిత్రపరిశ్రమలో మరో కుటుంబాన్ని, జీవితాన్ని ఇచ్చింది. ఈ ప్రయాణంలో మద్దతుగా నిలిచి ప్రేమను పంచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని ఆ పోస్ట్‌లో పేర్కొంది.

# అప్పటితో పోల్చితే ఇప్పుడు పవన్ కొంచెం నవ్వుతున్నారు!



ఓజీ'తో సినీప్రియుల్ని అలరించనున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్. ఆయన టైటిల్ పాత్ర పోషించిన ఈ సినిమాని సుజీత్ తెరకెక్కించారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటించింది. ఈ సినిమా ఈనెల 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు ప్రియాంక మోహన్.

"ఓజీ' చిత్రంతో రెండున్నరేళ్లుగా కలిసి ప్రయాణం చేస్తున్నా. దీని ద్వారా పవన్ కల్యాణ్‌తో కలిసి నటించే అవకాశం రావడం నాకు ప్రతిరోజూ అదృష్టమే. అందుకే ఈ ప్రయాణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఈ చిత్రాన్ని ప్రకటించాక దర్శకుడు సుజీత్ నాకు వీడియో కాల్‌లో ఈ కథ వినిపించారు. ఇందులో నేను కణ్మణి పాత్రలో కనిపిస్తాను. ఓజాస్ గంభీర జీవితాన్ని మలుపు తిప్పే పాత్ర ఇది. ఇప్పటి దాకా నేను చేసిన పాత్రల్లో నాకెంతో ఇష్టమైనది.. ప్రత్యేకమైనది ఇదే".

**ఇదే 'ఓజీ' కథ**

"అందరూ ఇది పూర్తిగా యాక్షన్ సినిమా అనుకుంటున్నారు. నిజానికి ఇందులో బలమైన ఫ్యామిలీ డ్రామా కూడా ఉంది. దాని చుట్టూనే యాక్షన్ ఓ భాగంగా ఉంటుంది. ఇది 1980-90లలో ముంబయి నేపథ్యంగా సాగే కథగా కనిపిస్తుంది. పవన్‌తో పాటు నా పాత్రను మలిచిన తీరు.. ఆహార్యం ఆ కాలానికి తగ్గట్లే ఉంటుంది. చాలా స్వీట్ గర్ల్‌గా కనిపించే కణ్మణి.. గంభీర పాత్రతో గాఢమైన ప్రేమలో పడటం.. ఫలితంగా అతని జీవితం మలుపు తిరగడం ఈ సినిమాకి కీలకం. ఇమ్రాన్ హష్మీ పోషించిన ఓమీ పాత్రతోనూ నాకు సన్నివేశాలున్నాయి. మరి ఈ కథలో సంఘర్షణకు.. యాక్షన్‌కు కారణం ఎవరన్నది సినిమా చూసే తెలుసుకోవాలి".

**పెద్ద హోదాలో ఉన్న ఎంతో సాధారణంగా**

పవన్ కల్యాణ్ ఎన్నికల్లో గెలవడానికి ముందు సెట్లో ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండేవారు. పుస్తకాలు చదువుకుంటూ కనిపించేవాళ్లు. సెట్లోకి వచ్చే తన పార్టీ సభ్యులతో మాట్లాడుతుండేవారు. ఎన్నికల్లో గెలిచి, ఉప ముఖ్యమంత్రి అయ్యాక హ్యాపీగా ఉన్నారు. చాలా ప్రశాంతంగా.. మరింత బాధ్యతగా కనిపిస్తున్నారు. అప్పటితో పోల్చితే ఇప్పుడు కొంచెం నవ్వుతున్నారు. ఎక్కువగా ప్రజల గురించే ఆలోచిస్తున్నారు. అంత పెద్ద హోదాలో ఉన్నప్పటికీ చాలా సింపుల్‌గానే ఉంటారు".

**పవన్ గురించి అప్పడే విన్నా!**

"పవన్ కల్యాణ్ క్రేజ్‌కు అవధుల్లేవు. నేను బెంగళూరులో ఉన్నప్పడే ఆయన క్రేజ్ గురించి నాకు తెలుసు. ఆయనతో కలిసి ప్రయాణం చేసిన తర్వాత నాకు అర్థమైంది.. నేను ఊహించిన దాని కన్నా ఇంకా ఎక్కువ క్రేజ్ ఉందని. అయితే పవన్‌కు ప్రజల్లో.. అభిమానుల్లో ఎంతటి క్రేజ్ ఉన్నా ఆయన ఒదిగే ఉంటారు. చాలా సామాన్యంగా ఉండటానికి ఇష్టపడతారు. సెట్లో అందర్నీ సమానంగా చూస్తారు. సింపుల్‌గా నేలపైనా.. మెట్లపైనా కూర్చోడానికి ఇష్టపడతారు. ఎప్పుడైనా సెట్లో ఆయనలా కింద కూర్చుంటే నేనూ వెళ్లి పక్కనే కింద కూర్చునేదాన్ని. నాకు పుస్తకాల గురించి చెప్పేవాళ్లు. అప్పుడప్పుడు రాజకీయాల గురించి మాట్లాడేవాళ్లు. తెరపైనా.. తెర వెనుకా ఆయన రియల్ హీరోనే".

## ప్రధాని మోదీ మాటకు అప్పుడు ఆశ్చర్యపోయా: నాగార్జున



వ్యక్తిగతంగా తనకు ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన మాటను ప్రముఖ నటుడు నాగార్జున గుర్తుచేసుకున్నారు. మోదీ పుట్టినరోజు (సెప్టెంబరు 17) సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. తొలిసారి ఆయన్ను కలిసినప్పటి విశేషాలను తాజాగా పంచుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. దేశం కోసం మోదీ వ్యక్తిగత జీవితాన్నీ త్యాగం చేశారని పేర్కొన్నారు.

**టీఎఫ్‌డీసీ ప్రోత్సాహం.. బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్**

"ప్రధాని గురించి మాట్లాడాన్ని గౌరవంగా భావిస్తున్నా. 2014లో గాంధీనగర్‌లో ఆయన్ను నేను తొలిసారి కలిశా. ఆ సమయంలో ఆయన చెప్పిన మాటకు ఆశ్చర్యపోయా. 'మా ఫ్యామిలీ ఫ్రెండ్స్ మిమ్మల్ని మైసూరులో మీట్ అయ్యారు. వాళ్లు మీ గురించి ఎన్నో విషయాలు చెప్పారు. వాళ్లెవరో మీకు తెలియకపోయినా ఫొటో దిగేందుకు అంగీకరించారని చెప్పారు' అని మోదీ గుర్తుచేసుకుని మరీ చెప్పడం నన్నెంతో ఆశ్చర్యానికి గురిచేసింది. ఎప్పుడూ అలాగే వినయంగా, సహానుభూతితో ఉండాలని, మనిషికి అవే ముఖ్యమని చెప్పారు. సినీ లెజెండ్స్‌లో ఒకరంటూ 'మన్ కీ బాత్' మా నాన్న (అక్కినేని నాగేశ్వరరావు) గురించి మోదీ ప్రస్తావించడం ఆనందంగా ఉంది" అని నాగార్జున తెలిపారు.

## ఇక నటనపైనే ఫోకస్: శాండీ



లియో, లోక, కిష్కింధపురి'... ఇలా వరుసగా నేను నటించిన చిత్రాలు హిట్ అయినందుకు హ్యాపీగా ఉంది. నా చిన్నప్పుడు అందరూ నా కళ్లను చూసి, 'డెత్ గోట్ ఐస్' అని ఆటపట్టించేవారు. ఆ కళ్లు నచ్చే 'లియో'కు లోకేశ్‌గారు నన్ను నటుడిగా ఎంపిక చేసుకున్నారు'' అన్నారు కొరియోగ్రాఫర్-యాక్టర్ శాండీ. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమా పరమేశ్వరన్ హీరో హీరోయిన్లుగా, శాండీ మాస్టర్ విలన్‌గా నటించిన చిత్రం 'కిష్కింధపురి'. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదలైంది.

ఈ సందర్భంగా శాండీ మాస్టర్ మాట్లాడుతూ- ''కిష్కింధపురి' సినిమా కోసం లుక్ టెస్ట్ చేసి, ఫైనల్‌గా దివ్యాంగుడు లుక్‌ను ఓకే చేశాం. ఓ సీన్‌లో డమ్మీ సిలిండర్‌తో హీరో నన్ను కొట్టాలి. కానీ అనుకోకుండా నిజమైన సిలిండర్‌తో కొట్టడంతో నా తలకు దెబ్బతగిలింది.

ఎమ్ఆర్ఐ స్కానింగ్ తీశారు. ఇప్పుడు బాగానే ఉంది. ఇక 'కూలీ'లోని 'మోనికా..పాట, 'విక్రమ్'లోని పాతల...పాతల', 'ఓజీ' సినిమాలోని ఓ ప్రమోషనల్ సాంగ్‌కు కొరియోగ్రఫీ చేశాను. ఇప్పుడు నా ఫోకస్ అంతా యాక్టింగ్‌పైనే. ప్రస్తుతం పా. రంజిత్ నిర్మాణంలో హీరోగా ఓ సినిమా, మలయాళ 'కథనార్'లో విలన్ రోల్ చేస్తున్నాను'' అని చెప్పారు.

**'కిష్కింధపురిని' అందరూ చూడాలి: చిరంజీవి**

'కిష్కింధపురి'ని హీరో చిరంజీవి ప్రత్యేకంగా వీక్షించి, ఓ వీడియో విడుదల చేశారు. ''నా రాబోయే చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' నిర్మాత సాహు గారపాటిగారు నిర్మించిన 'కిష్కింధపురి' మంచి విజయాన్ని సాధించింది. హారర్ సినిమాలంటే భయాన్ని ఎలివేట్ చేస్తూ దెయ్యం కథ చెబుతుంటారు. కానీ, ఈ సినిమాలో హారర్‌తోపాటు మంచి సైకలాజికల్‌పాయింట్‌ని యాడ్ చేసి చెప్పడం చాలా బాగుంది. శారీరక వైకల్యం కంటే మానసిక వైకల్యం ప్రమాదకరమని చెప్పారు డైరెక్టర్ కౌశిక్. ఈ సినిమా ద్వారా సాయి శ్రీనివాస్, అనుపమ మంచి హిట్‌ని తమ ఖాతాలో వేసుకున్నారు. చేతన్ మ్యూజిక్ బాగుంది. ఈ సినిమాని అందరూ చూడాల్సిన అవసరం ఉంది'' అని చిరంజీవి పేర్కొన్నారు

## ఆ ఇంటర్వెల్ చూసి ఆశ్చర్యపోతారు

బ్యూటీ' సినిమా చూశాక ప్రతి అమ్మాయికి వాళ్ల తండ్రి గుర్తొచ్చి కళ్లలో నీళ్లు తిరుగుతాయి" అన్నారు నటుడు నరేశ్ వీకే. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ చిత్రాన్ని జె.ఎస్.ఎస్.వర్ధన్ తెరకెక్కించారు. మారుతి టీమ్ ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంస్థలు నిర్మించాయి. నరేశ్, వాసుకి ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. "తండ్రీ-కూతుళ్ల అనుబంధాలతో అల్లుకున్న చిత్రమిది. ఇంటర్వెల్ చూసి అందరూ ఆశ్చర్యపోతారు. ఇక అక్కడి నుంచి ద్వితీయార్థమంతా ఎలా ఉంటుందన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమాతో ఓ వాస్తవిక కథను చూపించారు. ఇందులో ఈతరం యువత తమని తాము చూసుకుంటారు. ఈ చిత్రంలో అంకిత్ అందర్నీ ఆశ్చర్యపరుస్తాడు" అన్నారు. "ఈ కథలో ఉన్న పాయింట్ ఓ తల్లిగా నాకు బాగా కనెక్ట్ అయింది. ఒక అమ్మకు.. కూతురుకు ఉండాల్సిన అవగాహన, బాధ్యత ఈ కథలో ఉన్నాయి. ఈ చిత్రానికి నరేశ్ పాత్ర మూలస్తంభం. ద్వితీయార్థంలో తండ్రిగా ఆయన పాత్ర ఎమోషన్‌కు బాగా కనెక్ట్ అయ్యా. ఈ చిత్రం చూస్తే అమ్మాయిలు.. వాళ్ల తండ్రుల మధ్య ఉన్న అన్ని సమస్యలు తీరిపోతాయి" అన్నారు నటి వాసుకి.




# బంగ్లాదేశ్‌దే విజయం



అబుదాబి: ఆసియా కప్ టీ20 టోర్నీలో గ్రూప్-ఎ నుంచి ఇప్పటికే భారత్ సూపర్-4 చేరింది. బుధవారం జరిగే పాకిస్థాన్, యూఏఈ మ్యాచ్‌తో రెండో బెర్తు కూడా ఖరారైపోతుంది. కానీ గ్రూప్-బిలో మాత్రం చివరి వరకు ఉత్కంఠ తప్పేలా లేదు. మూడు మ్యాచ్‌లూ ఓడిన హాంకాంగ్ టోర్నీ నుంచి నిష్క్రమించగా.. శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ జట్లలో దేనికీ సూపర్-4 బెర్తు ఖరారవ్వలేదు. మంగళవారం ఉత్కంఠ పోరులో బంగ్లా 8 పరుగుల తేడాతో అఫ్గాన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ నెగ్గితే.. ఆ జట్టుతో పాటు శ్రీలంక రెండేసి విజయాలతో ముందంజ వేసేవి. బంగ్లా 2 ఓటములతో నిష్క్రమించేది. కానీ బంగ్లా గెలుపుతో దేనికీ బెర్తు ఖాయం కాలేదు. గురువారం ఈ గ్రూప్ చివరి మ్యాచ్‌లో శ్రీలంక, అఫ్గాన్ తలపడతాయి. లంక గెలిస్తే దాంతో పాటు బంగ్లా ముందంజ వేస్తుంది. అఫ్గాన్ గెలిస్తే ఆ జట్టు.. లంక, బంగ్లాల్లో మెరుగైన రన్‌రేట్ ఉన్న టీమ్ సూపర్-4 చేరుతాయి.

ఈ మ్యాచ్‌లో మొదట ఓపెనర్లు తంజిద్ హసన్ (52; 31 బంతుల్లో 4×4, 3×6), సైఫ్ హసన్ (30; 28 బంతుల్లో 2×4, 1×6).. మిడిలార్డర్ బ్యాటర్ తౌహిద్ హృదోయ్ (26; 20 బంతుల్లో 1×4, 1×6) రాణించడంతో బంగ్లా 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. అఫ్గాన్ బౌలర్లలో కెప్టెన్ రషీద్ ఖాన్ (2/26), నూర్ అహ్మద్ (2/23), అజ్మతుల్లా (1/19) సత్తా చాటారు. అనంతరం అఫ్గాన్ సరిగ్గా 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. నసుమ్ అహ్మద్ (2/11) ధాటికి ఛేదన ఆరంభంలోనే అటల్ (0), ఇబ్రహీం జద్రాన్ (5) వికెట్లు కోల్పోయిన అఫ్గాన్.. 18/2తో ఇబ్బందుల్లో పడింది. అయితే రహ్మనుల్లా గుర్బాజ్ (35; 31 బంతుల్లో 2×4, 2×6) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. తర్వాత రిషాద్ హసన్ (2/18) విజృంభణతో అఫ్గాన్ మళ్లీ తడబడింది. 77/5తో ఓటమి బాటలో సాగుతున్న అఫ్గాన్‌లో అజ్మతుల్లా (30; 16 బంతుల్లో 1×4, 3×6) మళ్లీ ఆశలు రేపగా.. ముస్తాఫిజుర్ (3/28), తస్కిన్ (2/34) బంగ్లాను గెలిపించారు.

# తొలి రౌండ్‌లో సింధు విజయం



షెన్‌జెన్: చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ పీవీ సింధు శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 18వ ర్యాంకర్ సింధు 21-5, 21-10తో ప్రపంచ 44వ ర్యాంకర్ జూలీ దవాల్ జేకబ్సన్ (డెన్మార్క్)పై గెలిచింది. కేవలం 27 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో సింధుకు ఏ దశలోనూ ప్రత్యర్థి నుంచి ఇబ్బంది ఎదురు కాలేదు. తొలి గేమ్ ఆరంభంలో సింధు చెలరేగి వరుసగా 12 పాయింట్లు నెగ్గడం విశేషం.

ఈ గెలుపుతో ఈ సీజన్‌లో స్విస్ ఓపెన్ తొలి రౌండ్‌లో జూలీ చేతిలో ఎదురైన ఓటమికి సింధు బదులు తీర్చుకుంది. ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ పోర్న్‌పవీ చోచువోంగ్ (థాయ్‌లాండ్)తో సింధు ఆడుతుంది. ముఖాముఖి రికార్డులో సింధు 6-5తో ఆధిక్యంలో ఉంది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత రైజింగ్ స్టార్ ఆయుశ్ శెట్టికి నిరాశ ఎదురైంది.

తొలి రౌండ్‌లో ఆయుశ్ 19-21, 21-12, 16-21తో ప్రపంచ ఐదో ర్యాంకర్ చౌ టియెన్ చౌ (చైనీస్ తైపీ) చేతిలో పోరాడి ఓడిపోయాడు. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ (భారత్) జోడీ 17-21, 11-21తో యుచి షిమోగామి-సయాక హొబారా (జపాన్) జంట చేతిలో పరాజయం పాలైంది.

**కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో...**

గతవారం హాంకాంగ్ ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్ చేరిన ఆయుశ్ మంగళవారం విడుదలైన ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకున్నాడు. నాలుగు స్థానాలు ఎగబాకిన ఆయుశ్ 27వ ర్యాంక్‌లో నిలిచాడు. హాంకాంగ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన లక్ష్య సేన్ మూడు స్థానాలు మెరుగుపర్చుకొని 17వ ర్యాంక్‌కు చేరుకున్నాడు.

# సర్వేశ్‌కు ఆరో స్థానం

**నేడు నీరజ్ చోప్రా క్వాలిఫయింగ్ ఈవెంట్**

టోక్యో: ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత హైజంపర్ సర్వేశ్ కుశారే తన అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఫైనల్లో 30 ఏళ్ల సర్వేశ్ ఆరో ప్రయత్నంలో 2.28 మీటర్ల ఎత్తును అధిగమించాడు. ఈ క్రమంలో 2.27 మీటర్లతో 2022లో నమోదు చేసిన తన అత్యుత్తమ ప్రదర్శనను సవరించాడు. అనంతరం 2.31 మీటర్ల ఎత్తును అధిగమించేందుకు సర్వేశ్ మూడుసార్లు యత్నించి విఫలమవ్వడంతో అతనికి ఆరో స్థానం దక్కింది.

హమీష్ కెర్ (న్యూజిలాండ్; 2.36 మీటర్లు)... సాంగ్‌హైక్ వూ (దక్షిణ కొరియా; 2.34 మీటర్లు), జాన్ స్టెఫెలా (చెక్ రిపబ్లిక్; 2.31 మీటర్లు) వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలు గెలిచారు. భారత అభిమానులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో ఈరోజు క్వాలిఫయింగ్ రౌండ్ జరగనుంది.

గ్రూప్ 'ఎ'లో డిఫెండింగ్ చాంపియన్ నీరజ్ చోప్రా (భారత్), సచిన్ యాదవ్ (భారత్) ... గ్రూప్ 'బి'లో భారత్ నుంచి మరో ఇద్దరు (రోహిత్ యాదవ్, యశ్‌వీర్ సింగ్) జావెలిన్ త్రోయర్లు బరిలో ఉన్నారు. ఫైనల్లో చోటు సంపాదించేందుకు 84.50 మీటర్లను కనీస అర్హత ప్రమాణంగా నిర్ణయించారు.





# పాక్ డిమాండ్‌కు నో

International Cricket Council

దుబాయ్: ఆసియా కప్ మ్యాచ్ సందర్భంగా తమ ఆటగాళ్లతో టీమ్‌ఇండియా క్రికెటర్లు కరచాలనం చేయనందుకు బాధ్యుడిగా పేర్కొంటూ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తప్పించాలన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించింది. భారత ఆటగాళ్లు కరచాలనాలు చేయకపోవడంలో రిఫరీ ప్రమేయం ఏమీ లేదని తేల్చిన ఐసీసీ.. పైక్రాఫ్ట్‌ను తప్పించలేమని పీసీబీకి స్పష్టం చేసినట్లు ఐసీసీ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. టాస్ సందర్భంగా భారత కెప్టెన్‌తో కరచాలనం ఉండదని పాక్ సారథి సల్మాన్ అఘాకు చెప్పింది పైక్రాఫ్టేనని, కాబట్టి అతణ్ని తప్పించాలని ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. పైక్రాఫ్ట్‌పై చర్యలు లేకుంటే ఆసియా కప్‌ను బహిష్కరిస్తామని కూడా పీసీబీ హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఐసీసీ వారి డిమాండ్‌ను పట్టించుకోలేదు. పహల్గాం దాడి అనంతర పరిణామాల దృష్ట్యా తీవ్ర వ్యతిరేకత మధ్య పాక్‌తో ఆసియా కప్ మ్యాచ్ ఆడింది భారత్. ఈ నేపథ్యంలోనే సూర్య.. పాక్ కెప్టెన్‌తో కరచాలనం చేయలేదు. అంతే కాదు, ఈ మ్యాచ్ గెలిచాక కూడా పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేసేందుకు భారత క్రికెటర్లు రాలేదు. దీన్ని పాక్ క్రికెటర్లు తీవ్ర అవమానంగా భావించారు. టోర్నీలో ఇక ముందూ పాక్‌తో మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఇదే వైఖరిని కొనసాగించనుంది.


బహిష్కరిస్తే..: పైక్రాఫ్ట్‌ను తప్పించకపోతే ఆసియా కప్ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన పీసీబీ.. అందుకు ఐసీసీ నిరాకరించినప్పటికీ మౌనంగా ఉండిపోయింది. ఆసియా కప్‌ను మధ్యలో బహిష్కరించి వెళ్లిపోతే జరిగే నష్టమేంటో తెలుసు కాబట్టే.. పాక్ అంత సాహసం చేయట్లేదన్నది స్పష్టం. ఒక వేళ పాక్ ఆసియా కప్ నుంచి తప్పుకొంటే టోర్నీ ద్వారా పాక్‌కు రావాల్సిన ఆదాయ వాటా దక్కదు. ఈసారి ఆసియా కప్‌లో 8 దేశాలు పాల్గొంటున్నాయి. ఇందులో ఐసీసీ పూర్తి స్థాయి సభ్య దేశాలైన భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌లకు టోర్నీ ఆదాయంలో 15 శాతం చొప్పున దక్కుతుంది. మిగతా 25 శాతం ఆదాయం అసోసియేట్ దేశాలైన యూఏఈ, ఒమన్, హాంకాంగ్‌లకు వెళ్తుంది. పాక్ తప్పుకుంటే రూ.105140 కోట్ల మేర నష్టపోవాల్సి వస్తుందని అంచనా. అసలే ఆర్థిక సంక్షోభంలో ఉన్న పీసీబీ అంత మొత్తాన్ని వదులుకునే స్థితిలో లేదు

# బుమ్రాకు విశ్రాంతి!



దుబాయ్: ఆసియా కప్ టీ20 టోర్నీలో గ్రూప్-ఎ నుంచి ఇప్పటికే సూపర్-4 బెర్తును ఖాయం చేసుకున్న భారత్.. ఒమన్‌తో నామమాత్రమైన చివరి లీగ్ మ్యాచ్‌కు తుది జట్టులో ఒక మార్పు చేయనున్నట్లు సమాచారం. శుక్రవారం జరిగే ఈ మ్యాచ్‌లో ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినివ్వనున్నారట. అతడి స్థానంలో హర్షిత్ రాణా లేదా అర్ష్‌దీప్ సింగ్ ఆడే అవకాశముంది. అంతకుమించి జట్టులో మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడడంతో ఒమన్ ఇప్పటికే సూపర్-4 రేసు నుంచి నిష్క్రమించింది. సూపర్-4లో భారత్ తన తొలి మ్యాచ్‌ను ఆదివారం ఆడుతుంది. ఈ నెల 24, 26 తేదీల్లో తర్వాతి మ్యాచ్‌లుంటాయి. ఫైనల్ 28న జరుగుతుంది.

# యూపీ యోధాస్‌పై బెంగాల్‌దే పైచేయి



జైపూర్: వైఫల్యాలతో సతమతమవుతున్న మాజీ చాంపియన్ బెంగాల్ వారియర్స్... ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్‌లో ఎట్టకేలకు గెలుపుబాట పట్టింది. మంగళవారం జరిగిన పోరులో 41-37తో యూపీ యోధాస్‌పై గెలుపొందింది. 2019 సీజన్ చాంపియన్ వారియర్స్ నాలుగు వరుస పరాజయాల తర్వాత మళ్లీ విజయం సాధించింది. ఆరు మ్యాచ్‌లాడిన బెంగాల్‌కు ఇది రెండో విజయం మాత్రమే! ఈ మ్యాచ్‌లో వారియర్స్ కెప్టెన్ దేవాంక్ (17 పాయింట్లు) తనదైన శైలిలో రాణించాడు. మిగతా వారిలో ఆశిష్ (6), మన్‌ప్రీత్ (5), పార్థిక్ (3) మెరుగ్గా ఆడారు. యూపీ తరఫున రెయిడర్లు గగన్ గౌడ (7), గుమన్ సింగ్ (5), డిఫెండర్లు అ□శు సింగ్, హితేశ్ చెరో 4 పాయింట్లు స్కోరు చేశారు.

రెండో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ 35-29తో బెంగళూరు బుల్స్‌పై నెగ్గింది. తమిళ్ తరఫున అర్జున్ (13), నరేందర్ (5), రోనక్ (4) బాగా ఆడారు. నేడు జరిగే పోటీల్లో తెలుగు టైటాన్స్‌తో దబంగ్ ఢిల్లీ, హరియాణా స్టీలర్స్‌తో పట్నా పైరేట్స్ తలపడతాయి.

# ఇక లక్ష్యం ఒలింపిక్సే

దిల్లీ: ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఇక 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్‌పై దృష్టి పెడతానని జైస్మీన్ లాంబోరియా చెప్పింది. "గత రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో విఫలమయ్యా. మూడో ప్రయత్నంలో స్వర్ణం గెలవడం ఎంతో సంతృప్తిగా ఉంది. ఆటను మెరుగుపరుచుకోవడంలో కోచ్‌లు ఎంతో సాయం చేశారు. ఇక 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్సే లక్ష్యంగా నా సాధన సాగబోతోంది" అని జైస్మీన్ తెలిపింది.

ఈ నవంబర్‌లో సొంతగడ్డపై జరిగే ప్రపంచకప్‌లో రాణించడమే తన లక్ష్యమని ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పసిడి గెలిచిన మరో బాక్సర్ మీనాక్షి కూడా పేర్కొంది. "తొలి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోనే స్వర్ణం నెగ్గడం చాలా సంతోషంగా ఉంది. భారత్ వేదికగా నవంబర్‌లో ప్రపంచకప్ జరగబోతోంది. ఈ టోర్నీలో స్వర్ణం గెలవాలన్నదే నా లక్ష్యం. ఓటముల నుంచి నేర్చుకుంటూ.. ఆటను ఎప్పటికప్పుడు మెరుగుపరుకుంటూ ముందుకు సాగుతున్నా" అని మీనాక్షి తెలిపింది.

ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పతకాలు గెలిచి భారత్ సత్తా చాటిందని.. స్వదేశంలో జరిగే ప్రపంచకప్‌లోనూ రాణిస్తామనే నమ్మకంతో ఉన్నట్లు మరో బాక్సర్ నుపుర్ షెరోన్ పేర్కొంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో నుపుర్ రజతం గెలవగా.. పూజ రాణి కాంస్యం సాధించింది.



# హ్యాండ్ షేక్ వివాదంలో అనూహ్య పరిణామం



అడుగులు వేయడం సరిగా రాని వయసులోనే అతడు పెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొన్నాడు. పది నెలల వయసులో తలపై వేడి వేడి నూనె పడడంతో విలవిల్లాడిపోయాడు. అక్కడే ఉన్న అతడి తాత ఆ చిన్నారిని ఎత్తుకుని ఆసుపత్రికి పరుగెత్తాడు. అప్పుడు అతడి తాత వాయు వేగంతో స్పందించడంతో ఆ పిల్లాడి ప్రాణం నిలిచింది. 24 ఏళ్లు గడిచాయి. ఇప్పుడు అదే పిల్లాడు మేటి అథ్లెట్ అయ్యాడు. ప్రపంచంలోనే వేగవంతమైన పరుగు వీరుల్లో అతడొకడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం కోసం బరిలో నిలిచిన ఆ బ్రెజిల్ కుర్రాడి పేరు అలిసన్ డాస్ సాంటోస్. టోక్యోలో 400 మీటర్ల హర్డిల్స్‌లో పసిడికి ఫేవరెట్‌గా నిలిచాడు. ప్రస్తుతం సాంటోస్ సెమీఫైనల్‌కు అర్హత సాధించాడు. అలిసన్ పెద్దవాడైనా చిన్నప్పటి ప్రమాదం తాలూకా గుర్తులు అలాగే ఉన్నాయి. తల, నుదురు, ముఖంపై కాలిన గాయాలు ఇంకా కనబడుతూనే ఉంటాయి. ఒకానొక సమయంలో తాను సమాజంలో బతకగలనా అనుకున్నాడు..! ఆత్మవిశ్వాసం లోపించడంతో ఏదీ చేయలేనేమో అని భావించాడు. మొదట జూడో ఆడాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొన్నేళ్ల తర్వాత ఆ ఆటలోనూ నిలవలేకపోయాడు. అయితే పరుగు పందేల్లో గెలిచే క్రీడాకారులకు ఎక్కువ డబ్బులు వస్తుండడంతో రన్నర్‌గా మారాడు. ఆ తర్వాత పరుగే అతడి జీవితంగా మారింది. 2013లో మొదలుపెట్టిన అతడు.. ఇక వెనక్కి తిరిగి చూడలేదు. తాను జీవితంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్నాడు కాబట్టి బలంగా నిలబడ్డాడు. 400 మీటర్ల హర్డిల్స్ పరుగులో ఉత్తమ అథ్లెట్‌గా ఎదిగాడు. 2017లో కెన్యాలో జరిగిన ప్రపంచ అండర్18 అథ్లెటిక్స్‌లో 400 మీటర్ల హర్డిల్స్‌లో అయిదో స్థానంలో నిలవడంతో ప్రపంచ స్థాయిలో పోటీపడగలననే ఆత్మవిశ్వాసం పెరిగింది. తర్వాత ఏడాది అండర్ 20 ఛాంపియన్‌షిప్ (ఫిన్లాండ్)లో 49.79 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం గెలిచి మరో అడుగు ముందుకేశాడు. 400 మీటర్ల హర్డిల్స్‌లో దక్షిణ అమెరికా రికార్డును ఆరుసార్లు బద్దలు కొట్టిన సాంటోస్.. నెమ్మదిగా స్థాయిని పెంచుకుంటూ పోయాడు.

**ఒలింపిక్స్‌లో రెండు పతకాలతో..:** ఒలింపిక్స్‌లో పతకం గెలవడం ప్రతి అథ్లెట్ కల. అలాంటిది రెండుసార్లు పోడియంపై నిలవడం అంటే...! సాంటోస్ 2020 టోక్యో, 2024 పారిస్ క్రీడల్లో కాంస్యంతో మెరిసి ఈ కలను నిజం చేసుకున్నాడు. ఈ రెండు ఒలింపిక్స్ క్రీడల మధ్యలో 2022 యూజీన్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సొంతం చేసుకున్నాడు. 2022, 24 డైమండ్ లీగ్‌లో పసిడి అతడికే దక్కింది. వార్‌హోమ్ (నార్వే), రాయ్ బెంజమిన్ (అమెరికా) నుంచి పోటీ ఉన్నా సాంటోస్ సత్తా చాటుతున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో విజేత బెంజమిన్ కాగా.. 2023లో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సాంటోస్ స్వర్ణం నిలబెట్టుకోకుండా వార్‌హోమ్ అడ్డుపడ్డాడు. ఈసారి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఈ ముగ్గురు బరిలో ఉన్నారు. మరోసారి ప్రపంచ విజేత కావాలనే పట్టుదలగా ఉన్నాడు సాంటోస్. అత్యంత ఆసక్తికరంగా మారిన ఈ రేసులో గెలిచేదెవరో చూడాలి. "సాహసాలు చేయడానికి ఎప్పుడూ వెనుకాడను. 400 మీటర్ల హర్డిల్స్ చాలా క్లిష్టమైంది. పోటీ చాలా తీవ్రంగానే ఉంటుంది. అలాంటి చోట నేను నిలబడడం ఆశ్చర్యమే. కాలిన గాయాలతో ఉన్న నన్ను చూసి అంతా గేలిచేసేవారు. అసహ్యించుకునేవారు. నన్ను చూసినప్పుడు వారికి కలిగే భావాలను ముఖం మీదే చెప్పేవారు. కానీ నాపై అవి చూపే ప్రభావం గురించి ఆలోచించేవారు కాదు. అసలు నేనేదైనా సాధించగలనా అనిపించేంది. కానీ పరుగు సానుకూల దృక్పథాన్ని పెంచింది. ఇప్పుడు నాలో ఎలాంటి ప్రతికూల ఆలోచనలు లేవు. నేను సాధించిన విజయాలు చూసి యువ అథ్లెట్లు స్ఫూర్తి పొందితే చాలు"